**Dr Mothukuri Anjaiah, Asst.Professor,University Library,**

**Dravidian University**

**Received a Prestigious National Award..**

**Distinguished Social Scientist Award**

---

**తేది: 24.10.2018**

ద్రావిడ విశ్వవిద్యాలయ సహాయ ఆచార్యులు డా.ఎమ్.అంజయ్యకు ప్రఖ్యాత సామాజిక శాస్త్రవేత్త – 2018 అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును పశ్చిమ బెంగాల్‌కు చెందిన ప్రముఖ విద్యా సంస్థ బి.సి.రాయ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ 2018 నుండి భారతీయ ఎమ్యునెన్స్ అవార్డును ప్రవేశపెట్టడం జరిగింది. ఈ అవార్డును ఆన్‌లైన్ ద్వారా నామినేషన్లను స్వీకరించి వాటిని స్క్రీనింగ్, వ్యాలువేషన్ ద్వారా ప్రముఖ విద్యా రంగంలో నిష్ణాతులను గుర్తించి ఎంపిక చేయడం జరిగింది.

డా.ఎమ్.అంజయ్య పరిశోధనా రంగంలో గ్రంథాలయ శాస్త్రంలోనూ, రాజనీతి శాస్త్రంలోనూ రెండు పిహెచ్‌డిలను పొందడమే కాకుండా రెండుసార్లు నెట్, ఒక మారు సెట్ పరీక్షను పాసయ్యారు. వీరికి బోధనా రంగంలో 25 సంవత్సరాలు అనుభవం మరియు 12 సంవత్సరాలు పరిశోధకులకు పర్యవేక్షకులుగా వ్యవహరిస్తున్నారు. వీరి వద్ద నలుగురు పిహెచ్.డి పట్టాలు పొందారు. ఈయన 125 అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర స్థాయి సదస్సుల్లో పాల్గొని పరిశోధనా పత్రాలు సమర్పించారు. డా.ఎమ్.అంజయ్య ద్రావిడ, శ్రీ వేంకటేశ్వర, కాకతీయ విశ్వవిద్యాలయాల్లో దూరవిద్యకు సంబంధించిన విద్యార్థులకు 8 పుస్తకాలను రాయడం జరిగింది. రాష్ట్ర స్థాయిలో అనేక జిల్లాల్లో పబ్లిక్ లైబ్రరీలలో పనిచేస్తున్న గ్రంథ పాలకులకు నిర్వహించే శిక్షణ తరగతుల్లో పాల్గొని నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అనేక ఉపన్యాసాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ గారు, రిజిస్ట్రార్ ఆచార్య బి.తిరుపతిరావు గారు డా.అంజయ్యను అభినందించారు. అధ్యాప, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

